www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 14 | ఆదివారం | 11 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

మంటల నడుమే...మాట ముచ్చట్లు...!





3

# పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హతలేదు

- ఈ భూమి కోసం ప్రాణాలైనా అర్పిస్తాం..
- అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్ కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు..
- భారత్ వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు..
- పాకిస్తాన్ దాడులు చేస్తే అంతకుమించి భారత్ దాడి చేస్తుంది
- ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



తొలిఅడుగు, హైదరాబాద్ : అమాయకుల్ని, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఇస్లాం పేరుతో పాక్ అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. పాకిస్థాన్ థియరీని తాము ఎప్పుడో తిరస్కరించామని పేర్కొన్నారు. పవిత్ర మాసంలో చిన్నపిల్లల్ని, అమాయకుల్ని చంపే పాక్‌కు.. ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు. భారత్ వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు.. పాకిస్తాన్ దాడులు చేస్తే అంతకు మించి భారత్ దాడి చేస్తుందన్నారు. ఆ దేవుడి దయతో మనం ఈ భారత భూమిపై జన్మించామని.. ఈ భూమి కోసమే ప్రాణాలు అర్పిస్తామంటూ పేర్కొన్నారు. పాకిస్థాన్ దృశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలని ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీతో కలిసి ఒవైసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుందని విమర్శించారు. భారత దేశం నుండి విడిపోయిన తరువాత పాకిస్తాన్.. ఇక్కడి హిందువులకు, ముస్లింల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూసిందన్నారు. పెహాల్గామ్‌లో కుటుంబ సభ్యుల ముందు అతికిరాతకంగా హతమార్చారు.అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూ ర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారన్నారు. పాకిస్తాన్ ఆర్మీ సివిలియన్స్ టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతు ందని.. దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటూ ఒవైసీ అన్నారు. భారతదేశ ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని సైనికులకు అండగా ఉంటామని ఒవైసీ స్పష్టం చేశారు.



## భారత్ ముందు నిలవలేం

పాక్ క్రికెట్ బోర్డు మాజీ చైర్మన్ ఆవేదన

తొలిఅడుగు, డెస్క్ : భారత్ తో పోలిస్తే పాకిస్థాన్ ఆర్థికంగా, అంతర్జాతీయంగా అత్యంత బలహీన స్థితిలో ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ ముందు నిలబడలేని దుస్థితి నెలకొందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాజీ చైర్మన్ నజామ్ సేథి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్,

2లో..

## త్వరలోనే భద్రతా దళాలకు రోబో



- సైనిక కార్యకలాపాల కోసం డీఆర్‌డీఓ హ్యూమనాయిడ్ రోబో రూపకల్పన
- ప్రమాదకర పరిస్థితుల్లో సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోలు

2లో..

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) సరికొత్త ఆవిష్కరణ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సరిహద్దుల్లోని క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో భద్రతా

# భారత్,పాకిస్తాన్ కాల్పుల విరమణ

- భారత్ - పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరుదేశాలు అంగీకరించినట్లు భారత్ విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు.
- పరస్పర దాడులకు విరామం ప్రకటిస్తూ భారత్, పాకిస్తాన్ లు కాల్పుల విరమణ ఒప్పందానికి ఆమోదం తెలిపాయి. ఈ ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా ప్రకటించింది.

2లో..




తొలిఅడుగు, న్యూఢిల్లీ : కాల్పుల విరమణ కు మధ్యవర్తిత్వం వహించాలని పాకిస్తాన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను అభ్యర్థించిందని సమాచారం. ఐఎంఎఫ్ రుణం విషయంలో పాక్ కు అమెరికా సపోర్ట్ చేయాలంటే బేషరతుగా కాల్పుల విరమణకు ముందుకు రావాలని ట్రంప్ పాకిస్తాన్ కు స్పష్టం చేసినట్లు సంబంధిత పరిణామాలతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి.భారత్ దాడులతో తీవ్ర స్థాయిలో నష్టపోతున్న పాకిస్తాన్ కాల్పుల విరమణకు ఏకపక్షంగా ముందుకు వచ్చింది.ఉద్రికత్తలు తగ్గించాలని కోరుతూ ఫోన్ చేసిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం జరపాలని విన్నవించింది.ఐఎంఎఫ్ నుంచి రుణం పొందే విషయంలో మద్దతు కోరుతూ పాకిస్తాన్ చేసిన అభ్యర్థన సందర్భంగా.. ఏకపక్షంగా, బేషరతుగా కాల్పుల విరమణకు అంగీకరించాలని పాక్ కు యూఎస్


## ఎలాగైతేనేం... భారత్-పాక్ యుద్ధం ఆపాను



తొలిఅడుగు డెస్క్ : భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ స్పందించారు. ఈ విషయంలో ఓ శుభవార్త అందిందని, తాను చేసిన శాంతి ప్రయత్నాలు ఫలవంతమయ్యాయని వెల్లడించారు. భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల విషయంలో తాము జోక్యం చేసుకోబోమని

2లో..

## పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం!




తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ సైన్యం జరిగిన కాల్పుల్లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్

2లో..

## పాక్ వక్రబుద్ధి..

### గుజరాత్ లో మళ్లీ డ్రోన్ దాడులు?...



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరోసారి ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌తో పాటు పలు సరిహద్దు రాష్ట్రాలపై డ్రోన్ల ద్వారా దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో సరిహద్దు ప్రాంతాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం రాత్రి అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి పలు భారత భూభాగాలపై పాకిస్థాన్ దాడులకు తెగబడినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్,

2లో..



## రైల్వేలో భారీగా ఉద్యోగాలు

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రైల్వే శాఖ గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 9,970 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్‌ఆర్‌బీ) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ

2లో..

## బాణసంచా కాల్చడంపై నిషేధం!



తొలిఅడుగు, హైదరాబాద్ : ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ భారత్‌లోని ప్రధాన నగరాల లక్ష్యంగా ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే భారత్ సరిహద్దు నగరాల్లో డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులకు పాల్పడిన పాక్.. దేశ రాజధాని ఢిల్లీ సహా

2లో..

# భారత్ ముందు నిలవలేం

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి, ఆపరేషన్ సిందూర్, ఆ తర్వాత మే 9వ తేదీ రాత్రి పాకిస్థాన్ వైపు నుంచి పలు భారత నగరాలపై దాడికి జరిగిన యత్నం, దానిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టడం వంటి ఘటనలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఓ టెలివిజన్ ఛానల్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్న నజామ్ సేథి, పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "మన దేశం చాలా బలహీనంగా తయారైంది. మనం ప్రస్తుతం ప్రమాదకరమైన దశలో ఉన్నాం. మన అంతర్గత పరిస్థితులు కూడా దారుణంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అమెరికా కూడా మనకు అండగా నిలబడేందుకు నిరాకరిస్తోంది. ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌లతో మన సంబంధాలు దెబ్బతిన్నాయి" అని నజామ్ సేథి విశ్లేషించారు. కార్యక్రమంలో యాంకర్ జోక్యం చేసుకుంటూ, భారత్ లో కూడా అంతర్గత సమస్యలు ఉన్నాయని, బంగ్లాదేశ్‌తో ఆ దేశ సంబంధాలు కూడా దెబ్బతిన్నాయని ప్రస్తావించారు. అయితే, నజామ్ సేథి ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చారు. "భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ చాలా చిన్న దేశం. అంతర్జాతీయంగా భారతదేశానికి ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. కానీ దురదృష్టవశాత్తు మనకు ఆ పరిస్థితి లేదు. ప్రస్తుత తరుణంలో విదేశీ పెట్టుబడులన్నీ భారత్ కే వెళుతున్నాయి. అరబ్ ప్రపంచం మొత్తం భారత్‌కే మద్దతుగా నిలుస్తోంది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు భారత్‌తో బిలియన్ డాలర్ల కొద్దీ పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారతదేశం ఏమాత్రం ఒంటరి కాదు, కానీ పాకిస్థాన్ మాత్రం ఒంటరైపోయింది" అని సేథి అన్నారు.

## త్వరలోనే భద్రతా
# దళాలకు రోబో

మొదటిపేజీ తరువాయి

దళాలకు అండగా నిలిచేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో ఒక 'హ్యూమనాయిడ్ రోబో'ను అభివృద్ధి చేస్తున్నట్లు డీఆర్‌డీఓ ఈరోజు వెల్లడించింది. ఈ రోబో సైనికుల మాదిరి నడుస్తూ, మానవ ఆదేశాలను స్వీకరించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయగలదు. దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో డీఆర్‌డీఓ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదకరమైన వాతావరణంలో, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ మిషన్లలో సైనికులు ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరాన్ని తగ్గించడమే ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మానవ సైనికులకు బదులుగా ఈ రోబోలు శత్రువుల కాల్పులను ఎదుర్కోవడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం వంటివి చేయగలవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న ఒక కీలక ఇంజనీర్ మాట్లాడుతూ, "ఈ హ్యూమనాయిడ్ రోబోను, ఆపరేటర్ ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని కచ్చితత్వంతో అమలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, కొండచరియలు వంటి కఠినమైన భూభాగాలపై కూడా సమర్థవంతంగా నడిచేలా దీని కాళ్లను రూపొందిస్తున్నాం" అని తెలిపారు. అంతర్గతంగా నిర్వహించిన కొన్ని కీలక పరీక్షల్లో ఈ రోబో ఇప్పటికే విజయవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అధికారులు పేర్కొన్నారు.

## పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం!

మొదటిపేజీ తరువాయి

మురళీనాయక్ అమరుడయ్యారు. ఇప్పుడు మరో యువ జవాన్ కూడా వీరమరణం పొందారు. జమ్మూలో పాక్ కాల్పుల్లో జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29) వీరమరణం పొందారు. సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర – తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్. ఇవాళ స్వస్థలానికి సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం తీసుకొచ్చే అవకాశం ఉంది. కాగా, ఈ కాల్పుల్లో ఆయనతో పాటు ఇద్దరు సాధారణ పౌరులు కూడా చనిపోయినట్లు తెలుస్తోంది.

# రైల్వేలో భారీగా ఉద్యోగాలు




మొదటిపేజీ తరువాయి

పోస్టులకు టెన్త్, ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు ఆన్‌లైన్ దరఖాస్తులను మే 11, 2025వ తేదీలోపు సమర్పించాల్సి ఉంది. అయితే తాజాగా దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు ఆర్ఆర్‌బీ ప్రకటించింది. దీంతో మే 19, 2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లభించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు గడువు తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ నోటిఫికేషన్ కింద అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్డా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.. రీజియన్లలో నియామకాలు చేపట్టనున్నారు. పదో తరగతితో పాటు ఐటీఐ పూర్తి చేసిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా సంబంధిత విభాగంలో మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా, ఇంజినీరింగ్ డిగ్రీ చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయోపరిమితి జులై 01, 2025 నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు..ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250.. జనరల్ అభ్యర్థులకు రూ.500 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది.రాత, వైద్య పరీక్షల ఆధారంగా ఉద్యోగాల ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి ప్రారంభ వేతనం నెలకు రూ.19,900తోపాటు ఇతర అలవెన్స్‌లు కూడా ఉంటాయి.

## బాణసంచా కాల్చడంపై నిషేధం!

మొదటిపేజీ తరువాయి

దేశంలోని ప్రధాన నగరాలను టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఈ క్రమంలోనే హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్–పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. భారత్–పాక్ మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నగరంలో బాణాసంచా కాల్చడం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. బాణాసంచా శబ్దాలు సైతం పేలుళ్ల సంభవించినప్పుడు ఏర్పడే శబ్దాల వలే ఉండటంతో, ఇవి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు దారితీయొచ్చని ఆయన భావించారు. ప్రజల్లో భయాందోళనలు తొలగించడం, శాంతిభద్రతలను కాపాడటం వంటి లక్షాలతోనే సీపీ సీవీ ఆనంద్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వస్తాయని సీవీ ఆనంద్ తెలిపారు. పాక్–భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఎవరైన ఈ ఆంక్షలను ఉల్లంఘించి బాణసంచా కాల్చినట్టు తెలుస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించినట్టు సమాచారం.

## ఎలాగైతేనేం...
## భారత్-పాక్ యుద్ధం ఆపాను

మొదటిపేజీ తరువాయి

అమెరికా ఉపాధ్యక్షుడు చెప్పడం సరికాదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ తాను పట్టువిడవకుండా అమెరికాలోని రిపబ్లికన్లు, డెమొక్రటిక్ పార్టీల నేతలతో పాటు, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల నాయకులతోనూ నిరంతరం సంప్రదింపులు జరిపానని పాల్ తెలిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగానే ఉద్రిక్తతలు చల్లబడే దిశగా, శాంతియుత వాతావరణం నెలకొనే దిశగా ఎట్టకేలకు శుభవార్త అందిందని పేర్కొన్నారు. అమెరికా ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని చెప్పినా, నేను ఆశలను విడిచిపెట్టలేదు. ప్రార్థిస్తూనే ఉన్నా.. రాత్రీ పగలు పనిచేస్తూనే ఉన్నా" అని పాల్ అన్నారు. "యుద్ధం ద్వారా నష్టమే కానీ లాభం లేదు. ఈ విషయాన్ని గమనించాలి. లక్షల మంది అమాయక ప్రజలు చనిపోతారు. లక్షల కోట్లు ఆస్తి నష్టం కలుగుతుంది" అని పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించేలా ఉగ్రవాదులు దాడులు చేస్తే మాత్రం ఉపేక్షించకూడదని, అలాంటి చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పూర్తిగా సమసిపోయి, శాశ్వత శాంతి నెలకొనాలని ఆకాంక్షించే వారందరూ మే 24వ తేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో జరిగే శాంతి సభకు హాజరుకావాలని కేఏ పాల్ పిలుపునిచ్చారు.

# భారత్,పాకిస్తాన్ కాల్పుల విరమణ




మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు ట్రంప్ షరతు విధించారు.

భారత్ తో శత్రుత్వాన్ని నిలిపివేయాలని ట్రంప్ పాకిస్తాన్ పై ఒత్తిడి తెచ్చారు. అలా చేస్తేనే, ఐఎంఎఫ్ రుణం విషయంలో మద్ధతు ఇస్తామని స్పష్టం చేశారు.అనంతరం, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్క్ రూబియో భారత్, పాకిస్తాన్ దేశాల ప్రధానులు, విదేశాంగ మంత్రులు, జాతీయ భద్రత సలహాదారులతో మాట్లాడారు.ఈ నేపథ్యంలో, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లా శనివారం మధ్యాహ్నం 3.35 గంటలకు భారత లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కు స్వయంగా ఫోన్ చేశారు.కాల్పుల విరమణ ప్రతిపాదనను భారత డీజీఎంఓ ముందు ఉంచారు.తక్షణమే తాము పూర్తి స్థాయిలో, బేషరతుగా కాల్పుల విరమణకు, వైమానిక దాడులను ఆపేయడానికి సిద్ధంగా ఉన్నట్లు భారత డీజీఎంఓకు పాక్ డీజీఎంఓ తెలిపారు.భారత్ ప్రతిస్పందన

దాంతో, కాల్పుల విరమణ ప్రతిపాదను అంగీకారం తెలిపింది. అయితే, భవిష్యత్తులో ఏ ఉగ్రదాడి జరిగినా యుద్ధ చర్యగానే చూస్తామని స్పష్టం చేశారు. కాల్పుల విరమణకు సంబంధించి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ సహా భారత ఉన్నతాధికారులతో అమెరికా, ఇతర దేశాల ప్రతినిధులు మాట్లాడారని, అయితే భారత్, పాకిస్తాన్ దేశాల విదేశాంగ మంత్రుల మధ్య కానీ, ఎన్ఎస్ఏల మధ్య కానీ ఎలాంటి సంప్రదింపులు జరగలేదని సంబంధిత వర్గాలు తెలిపారు.

# పాక్ వక్రబుద్ధి..

మొదటిపేజీ తరువాయి

ఉధంపుర్‌లలో భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు చెబుతున్నారు. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సైతం పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రయోగించిన పలు డ్రోన్లను భారత గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా ఎదుర్కొని, ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. పోఖ్రాన్‌తో పాటు శ్రీనగర్‌లోని ఆర్మీ ప్రధాన కార్యాలయం సమీపంలో కొన్ని డ్రోన్లను కూల్చివేసినట్లు సమాచారం. ఈ దాడుల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పుర్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, బాడ్‌మేర్‌లలో ముందు జాగ్రత్త చర్యగా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. జమ్మూకశ్మీర్‌లోని కరువా జిల్లాలో కూడా బ్లాక్‌అవుట్ పాటించడంతో పాటు, జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగించారు. పంజాబ్‌లోని మోగాలోనూ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పాకిస్థాన్ డ్రోన్ల దాడుల ప్రభావం గుజరాత్‌పైనా పడినట్లు తెలుస్తోంది. కచ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయని ఆ రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి వెల్లడించారు.

దీంతో రాష్ట్రంలో పూర్తి బ్లాక్‌అవుట్‌ను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని ఆయన 'ఎక్స్' ద్వారా విజ్ఞప్తి చేశారు. సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితుల దృష్ట్యా భద్రతా బలగాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.






# మంటల నడుమే...మాట ముచ్చట్లు...!

చందానగర్ / తొలిఅడుగు : ఓ వైపు అగ్ని ప్రమాదం .. మరో వైపు తగలబడుతున్న భవంతులో మంటలను ఆర్పే ప్రయత్నం కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రం మొదలైన మంటలు శనివారం ఉదయం వరకు అదుపులోకి రాలేనంతగా అగ్ని ప్రమాదం సంభవింస్తే.. చందానగర్ పరిదిలోని సెంట్రో, ఆర్ కె కలెక్షన్స్ షూరూంలో ప్రమాదం జరిగిన సంఘటన తెలిసిందే.. షార్ట్ సర్క్యూట్ తో తలెత్తిన మంటలతో ఈ రెండు షోరూంలు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఈ ఘటన నుంచి పూర్తిగా బయటపడకముందే... సెంట్రో, ఆర్‌కె కలెక్షన్ షోరూంల వద్దకు ఇన్సూరెన్స్ అధికారులు వచ్చారు. ఓ వైపు మంటలు ఆర్పుతుండగానే ఇన్సూరెన్స్ అధికారులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అప్పటికే ప్రమాదం జరిగిన అనుభవం ఉన్న సెంట్రో షోరూం వారి తీవ్ర నిర్లక్ష్యం కన్పిస్తుందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో ఇదే షూరూంలో మంటలు వ్యాపించి ప్రమాదం సంభవించిందని అప్పుడు పెను ప్రమాదం తప్పినప్పటికీ... రెండో సారి అదే ప్రమాదం ముంచుకొచ్చింది. పక్కనే ఉన్న ఇతర మాల్స్ లోకి మంటలు వేగంగా వ్యాపించాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎత్తైన భవంతులు పక్క పక్కనే ఉండడంతో వేగంగా మంటలు వ్యాపించాయి.

**– పని చేయని ఫైర్ సేఫ్టీలు...!**

ప్రజలతో నడిచే వివిధ వ్యాపార సంస్థలు, ఆస్పత్రులు, మాల్స్ లో ఖచ్చితంగా ఫైర్ సేఫ్టీ ఉండాలి. కానీ ఇక్కడ ఎటువంటి ఫైర్ సేఫ్టీ డబుల్ ఎగ్జిట్ లేకపోవడం వల్ల కూడా పెద్ద ప్రమాదానికి దారి తీసిందని చెప్పవచ్చు. బిల్డింగ్‌కు ఫైర్ సేఫ్టీ లేదని తెలుస్తోంది. నాలుగైదు అంతస్తుల బిల్డింగ్‌లో పెద్ద మొత్తంలో వస్త్ర నిల్వలు ఉన్నప్పటికీ, ఎక్కడా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు లేవు. ఫైర్ ఆలారం, స్ప్రింక్లర్లు, సేఫ్టీ గోడ్స్ లాంటి బేసిక్ సదుపాయాలూ లేవు. అయినా ఆ షోరూమ్ నడుస్తోంది అంటే, అధికారుల ఆశీస్సులే అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా అగ్నిమాపక బృందం సైతం మంటలు ఆర్పడానికి నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఫైర్ ఇంజన్లు వచ్చినా మంటలు ఆర్పడం కష్టంగా మారింది. ఇదంతా ఏ ఒక్క బిల్డింగ్ లో సరైన ఫైర్ సేఫ్టీ లేకపోవడమే కారణమని పలువురు పేర్కొన్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఇటువంటి ప్రాంతాల్లో ఒకేసారి మంటలు

**-ఇన్సూరెన్సు అధికారులతో బేటీ**
**-ప్రజా రక్షణలో నిర్లక్ష్యం**
**-ఫైర్ సేఫ్టీల కరువు**




వ్యాపించడంతో పెద్ద ముప్పులా మారింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోయినా తీవ్ర ఇబ్బందులు పడక తప్పలేదు.

సెంట్రో షోరూంలో ఇలా ప్రమాదం జరగడం ఇది రెండోసారి అయినప్పటికీ వారిలో ఎటువంటి చలనం లేదు. కాగా శనివారం ఉదయమే సెంట్రో, ఆర్కే కలెక్షన్ షోరూంల వారు ఇన్సూరెన్స్ అధికారులతో బిజీగా మారడం చూసి పలువురు అసహనం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతూ.. తమ నష్టాన్ని పూడ్చుకోవడానికి ఇన్సూరెన్స్ వారితో క్లెయిమ్ చేయించుకునే పనిలో పడ్డారని విమర్శలు విన్పించాయి. రెండో సారి సెంట్రో షోరూంలో ఇలా జరగడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**– నామ్ కే వాస్తేగా ఫైర్ సేఫ్టీలు..**

పక్కనే ఉన్న వూంబ్ ఫెర్టిలిటీ హాస్పిటల్ మరియు వాణి సదన్ భవనలో ఉన్న కొన్ని షాప్ బోర్డు లకు కూడా కాస్త మంటలు వ్యాపించాయి. అయితే వుంబు హాస్పిటల్ లో ఫైర్ సేఫ్టీ ఉన్న అందులో నీళ్లు రాకపోవడంతో ఇబ్బందులు తప్పలేదు. ముందుగా ఆస్పత్రిలో ఉన్న వారందరినీ ఖాళీ చేయించినప్పటికీ మంటలను అదుపు చేయడంలో తీవ్ర ఇబ్బందులు తప్పలేదు. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వచ్చే ఇటువంటి భవంతుల్లో మాల్స్ లో ఫైర్ సేఫ్టీలు అందుబాటులో ఉండాల్సి ఉన్నా నిర్లక్ష్యం ప్రదర్శించారని పలువురు పేర్కొన్నారు. ఏ ఒక్క బిల్డింగ్ లోనైనా ఫైర్ సేఫ్టీసరిగా ఉంటే ఇంత మంటలు వ్యాపించి ఉండేవి కావని పేర్కొంటున్నారు. పెద్ద పెద్ద భవంతులు నిర్మాణం చేయడం అందులో కనీస చర్యలు పాటించకపోవడం వల్ల ఇటువంటి దుస్థితి తలెత్తుతుంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలోనే నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. సంబందిత అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రజా రక్షణ లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# వీర జవాన్‌ల త్యాగం మరువలేనిది..

**– ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

ఎల్బీనగర్, తొలిఅడుగు :: పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన మురళీ నాయక్, సచిన్ యాదవ్‌లకు నివాళిగా శనివారం రాత్రి ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియదర్శిని పార్కు నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాల్గొని వీర జవాన్‌లకు ఘన నివాళు లర్పించా రు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. యుద్ధభూమిలో ప్రాణత్యాగం చేసిన మురళీనాయక్ కుటుంబా నికి పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుటిల యుద్ధనీతి విఫలమవుతున్నదన్నారు. మన త్రివిధ దళాలు దేశ భద్రతను కాపాడడంలో అపారమైన ధైర్యంతో ముందుంటున్నాయని అన్నారు. గత 50 సంవత్సరాల్లో పాకిస్థాన్ మద్దతుతో పనిచేసిన ఉగ్రవాదులు వేలాది అమాయకుల ప్రాణాలను బలిగొన్నారని అన్నారు. కానీ ప్రస్తుతం దేశ నాయకత్వం మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన నేపథ్యంలో, మన దళాలు మరింత బలంగా స్పందిస్తున్నాయని అన్నారు. దేశ భద్రత విషయంలో అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు ఒకే మాట మీద ఉండ టం గర్వకారణమని, మనమందరం త్రివిధ దళాలకు పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అన్నా రు. టర్కీ లాంటి కొన్ని దేశాలు భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా, మన దేశం వారి కుటిల నైతికతకు గట్టి బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ప్రతి పౌరుడికి సరిహద్దుల్లో యుద్ధం చేసే అవకాశం ఉండకపోవచ్చు, కానీ మన సైనికులకు అండ గా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. దేశ రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉన్న 20 కోట్ల మంది టాక్స్ పే యర్స్ తమ వంతుగా విరాళాలు అందించాలని కో రారు. తమ బాధ్యతగా రూ. 3 లక్షల విరాళాన్ని ఇండియన్ ఆర్మీకి అందిస్తున్నామని, ఈ చెక్కును 2-3 రోజుల్లో పంపించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వర ప్రసాద్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తిలక్ రావు, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, యువత, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల్లో అధికమవుతున్న గుండెజబ్బులు

**– ఆరోగ్యంపై హెచ్‌ఆర్ అధికారులు చొరవ తీసుకోవాలి– స్టార్ హెచ్‌ఆర్ సమ్మేళనంలో అతిథులు**



తొలిఅడుగు : యువ ఉద్యోగుల్లో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమస్యను ఎదుర్కొనడంలో భాగంగా హైదరాబాద్‌లోని స్టార్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో స్టార్ హెచ్‌ఆర్ సమ్మేళనం 2025 నిర్వహించారు. 120కు పైగా ప్రముఖ సంస్థల హెచ్‌ఆర్‌లు, ఆరోగ్య పర్యవేక్షకులు, కార్యాలయ నిర్వహణాధికారులు హాజరై, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై చర్చించారు.

నిత్యం ఆరోగ్య తనిఖీలు, మానసిక ఒత్తిడి తగ్గించే కార్యక్రమాలు, ఆరోగ్యవంతమైన ఆహారం, విరామాలు వంటి అంశాలను సంస్థ సంస్కృతిలో భాగం చేయడం అవసరమని పలు సంస్థలు సూచిస్తూ తమ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి వివరించారు. శారీరక చలనం లేకపోవడం, అసమయ భోజనాలు, అధిక ఒత్తిడి వంటి కారణాలతో.. రక్తపోటు, మధుమేహం, అధిక బరువు, నిద్రలేమి వంటి సమస్యలు యువతను వేధిస్తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరించారు. స్టార్ ఆస్పత్రుల పరిశోధనల ప్రకారం 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న ఉద్యోగుల్లో గుండెపోటు రేటు ఆందోళనకరంగా ఉందని నిపుణులు పేర్కొన్నారు. పౌష్టికాహార లోపం, ఒత్తిడి, నిదానంగా జరిగే వైద్య తనిఖీలే ఇందుకు ప్రధాన కారణాలని చెప్పారు. గాలి నాణ్యత, కాంతి, కూర్చునే విధానాలు ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని కార్యాలయ నిర్వహణ నిపుణులు వివరించారు. అనారోగ్య ప్రమాద అంచనాలు, హృదయ ఆపాతం సమయంలో తొందరగా స్పందించే విధానాలు, ప్రాథమిక సహాయ శిక్షణ వంటి అంశాలలో మనవ వనరుల విభాగం కీలకపాత్ర పోషించాలి అని నిపుణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీటీ డేటా హెచ్‌ఆర్ తిరుమలారెడ్డి, స్టార్ ఆస్పత్రుల తాత్కాలిక విభాగం హెచ్‌ఆర్ డాక్టర్ రాహుల్ కట్టా, ఇన్‌వెస్కో హెచ్‌ఆర్ ప్రత్యూష శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్ అద్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమం







తొలిఅడుగు, జనగామ, మే 10 : సేవాలాల్ సేన జిల్లా యువజన అధ్యక్షులు తేజావత్ మోహన్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా శనివారం జనగామ జిల్లా ఆసుపత్రి జనగామ రైల్వే స్టేషన్ బస్టాండ్ వద్ద గుడిసెలలో ఉన్న చిన్నపిల్లలకు పులిహోర అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ... పుట్టినరోజు జరుపుకుంటున్న సేవాలాల్ సేన జిల్లా యువజన అధ్యక్షులు తేజావత్ మోహన్ నాయక్ కు అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ ఫౌండేషన్ ఆలోచనలు భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు, సురేష్ గణేష్ శ్రీకాంత్, శోభన్ ,సంపత్ మణి ,చరణ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ కి చుంచు శ్రీకాంత్ వార్నింగ్.



తొలిఅడుగు, జనగామ, మే 10 : జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్తాన్ టెర్రరిస్టులతో పోరాడుతున్న భారత దేశం, భారత సైన్యం, ప్రధాని నరేంద్ర మోడీ కోసం దేవాలయం అయ్యగారు దత్తు శర్మ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు చుంచు శ్రీకాంత్ మాట్లాడుతూ ... భారత సైన్యం అనుమతిస్తే సైన్యంలో చేరి భారత ఆర్మీ తరపున పాకిస్తాన్ కి వ్యతిరేకంగా పోరాడడానికి నాతో పాటు కిరణ్, రాజు, వినయ్, సంతోష్ పూర్తి ఆరోగ్యంగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇకనైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకొని టెర్రరిస్టులను భారతదేశానికి అప్పగించి, భారత్ ను శరణు కోరి, దేశ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. లేదంటే భారత సైన్యం చేతిలో భారీ మూల్యం తప్పదని హెచ్చరించడం జరిగింది. ముష్కరుల చేతిలో చనిపోయిన వారికి వీరమరణం పొందిన భారత సైనికులకు సంతాపం తెలపడం జరిగింది. అదేవిధంగా త్రివర్ణ పతాకం చేత పట్టుకుని భారత్ మాతాకీ జై, జై జవాన్, జై కిసాన్ అని నినాదాలు చేయడం జరిగింది.

## మహమ్మద్ ఇక్బాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనంపల్లి హనుమంతరావు



తొలిఅడుగు, గజ్వేల్, మే 10 : కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఇక్బాల్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే లిటైగర్ మైనంపల్లి హనుమంతరావు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ సోదరుడు మహమ్మద్ ఫారుక్, జానీ, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు అనిల్ రెడ్డి, మన్నె కృపానందం యువజన నాయకులు రాజిరెడ్డిపల్లి రాజు ఆళ్లకుంట తిరుపతి, కాంగ్రేస్ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## శ్రీకృష్ణ యాదవ సంఘము మండల నూతన కార్యవర్గం ఎన్నిక



తొలి అడుగు, చిన్నకోడూరు, మే 10 : చిన్నకోడూరు మండలం లోని 24 గ్రామాల యాదవ సంఘము సభ్యులచే మండలం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు గా కిష్టాపూర్ గ్రామానికి చెందిన సందబోయిన పర్షరాం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,అంతేకకుండా ఉప అధ్యక్షులు గా బంక పోచయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి గా సిద్ధుల శ్రీనివాస్, కార్యదర్శిలుగా సందబోయిన వెంకటనర్సయ్య, పొట్ల ఎల్లయ్య, క్యాషియర్ గా ఇస్కిల్ల పర్శరాములు గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్బంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతు యాదవ్ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు లిఈ కార్యక్రమం లో ఆయా సంఘాల యాదవ నాయకులు కాల్వ ఎల్లయ్య యాదవ్, వంగ సంపత్ యాదవ్, మీసం మహేందర్ యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్,జక్కుల రాములు యాదవ్, నాలువల రాజు యాదవ్, కన్నబోయిన రాజు యాదవ్, కన్నబోయిన బాలకిషన్ యాదవ్, తమ్మనవేనా మల్లేశం యాదవ్, బత్తుల మల్లేశం యాదవ్,నక్క శ్రీను యాదవ్, కావడి సత్తయ్య,వివిధ గ్రామాల యాదవ సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ విధానం ద్వారా పథకాన్ని పెదలకు అందకుండ కుట్రలు

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల.శంకర్**



తొలిఅడుగు, చిన్నకోడూరు, మే 10 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోరు ఆధారంగా అమలు చేయడం వలన అసలు లబ్ధి పొందాల్సిన పేద దళిత కుటుంబాలకు అందని ద్రాక్షగా మారుతుంది, సిబిల్ స్కోర్ విధానాన్ని ఎత్తివేసి, బ్యాంక్ లింకెజ్ లేకుండా రుణాలు అందించాలని. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల. శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది దళిత పేద కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా. సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగిందని, ఇప్పుడు అదే సాకుగా చూపిస్తూ సిబిల్ స్కోర్ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే, దాదాపు 40 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాస్ పథకానికి 16.25 లక్షల మంది దరఖాస్తు చేసిన నేపథ్యంలో, ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.పథకం కింద నిధులు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయబడతాయి కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.వెంటనే బ్యాంకు అధికారులతో చర్చించి, సిబిల్ సర్కార్ వంటి విధానాలకు స్వస్తి పలికే విధంగా పునరాలోచన చెయ్యాలి. దళిత బహుజన ఫ్రింట్ తరపున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పారదర్శకంగా జరగాలి

**- మానే రామకృష్ణ భద్రాచలం బిఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు**



తొలిఅడుగు, మణుగూరు, మే 10 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో అధికారులు పారదర్శకత పాటించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ ఒక ప్రకటన తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు నియోజకవర్గంలో అన్ని మండలాలలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం లిస్టు తయారుచేసి ఆ లిస్టులే అధికారులు ఆమోదించాలని అధికారులపై ఒత్తిడి తీసికొస్తూ అధికారులని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు.

%వా1, వా2, వా%3, అనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మానే రామకృష్ణ డిమాండ్ చేశారు.

ఇట్టి విషయంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పర్యవేక్షిస్తామని ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డా ఎంతటి వారినైనా ఉపేక్షించే పనిలేదని అధికారులు ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని లేని యెడల ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని మరల రీయంక్వైరీ చేయిస్తామని అట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించబోమని హెచ్చరించారు. మొన్న జరిగిన గృహ నిర్మాణ శాఖామంత్రి భద్రాచల నియోజకవర్గ పర్యటనలు ప్రతి మండలంలో ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవ్వడమే లబ్ధిదారుల ఎంపిక లిస్టులో ఎంత అవినీతి జరిగిందో దీనికి నిదర్శనం అని అన్నారు అట్టి విషయంలో మరలా సర్వే చేసి నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్ చార్జ్ మానే రామకృష్ణ డిమాండ్ చేశారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం

స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహోర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947- 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పవల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్లోను, పార్లమెంట్, పఠాన్కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది.

భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్ఒసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్టన్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్ను లక్ష్యంగా చేసుకున్న పాక్కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ ఢిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది.ఇప్పుడు పాక్ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమైనాయి. ఎల్ఒసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముంటుంది?భారత్లోని పలు నగరాల ఎయిర్ ఫోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది.

లాహోర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయి లాహోర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది. కశ్మీర్లో టూరిజం వ్యాప్తిచెందుతూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకుని, పాకిస్తానీయుల చర్యలపట్ల విసుగెత్తి భారత్లో ఉంటేనే తమకు మేలని కశ్మీర్ ప్రజలే కాకుండా పిఒకెలోని యువత కూడా భావిస్తున్నది. పాక్లోని బెలూచిస్తాన్, సింధు ప్రాంతాల ప్రజలు ఎందుకు పాకిస్తాన్పై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారో కశ్మీర్ ప్రజానీకం అవగతం చేసుకుంది.అభివృద్ధి బాటలో పయనిస్తున్న బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసి, ఎలా అరాచకాన్ని సృష్టిస్తున్నదో, పాక్ ప్రమేయంతో బంగ్లాదేశ్కు ఏ గతి పట్టిందో విదితమే.

## మహిళను హత్య చేసి బంగారం, వెండి వస్తువులు దొంగలించిన కేసులో నిందితురాలిని 24 గంటల్లోపు పట్టుకుని అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు.



తొలిఅడుగు, గజ్వేల్, మే 10 : మహిళను హత్య చేసి నగదు దొంగలించిన సంఘటనలో ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ కేసు వివరాలు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 08-05-2025న రాత్రి పిర్యదు దారుడు గడియారం నాగరాజు, ముత్యాలు, వయస్సు 40 సంవత్సరాలు, రహిమత్ నగర్, గజ్వేల్, తన తల్లి గడియారం బాలమణి (62)ను ఆమె నివాసంలో హత్య చేసి బంగారు చెవిపోగులు వెండి కాళ్ల కడియాలు దొంగిలించారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.

కేసు పరిశోధనలో భాగంగా నూతన టెక్నాలజీ, సీసీ కెమెరాలు ఉపయోగించి కేసు పరిశోదన ప్రారంభించారు. నేరస్థలాన్ని పరిశీలించారు మృతదేహం దగ్గర రెండు విరిగిన గాజులు లభించాయి. సీసీటీవీ ఫుటేజ్ ప్రత్యక్ష పరోక్ష సాక్ష్యాదారాల ప్రకారం పై నిందితురాలిని శనివారం నాడు అదుపులోకి తీసుకొని విచారించగా మృతురాలు బాలామణి నేరస్తురాలికి గత సంవత్సరం క్రితం సంగాపూర్ లోని కల్లి కాంపౌండ్ లో పరిచయం ఏర్పడింది. తరువాత నిందితురాలికి డబ్బులు అవసరం ఉన్నప్పుడల్లా మృతురాలి వద్ద నుండి డబ్బులు తీసుకునేది. గత నెల రోజుల క్రితం ఆమెకు ఆమె చిన్న కోడలు సరిత ఏ వాణి తో గొడవ జరగగా ఆమె కొడుకు గడియారం నాగరాజు, కోడలు తన ఇద్దరు పిల్లలతో సహ ఇల్లు ఖాళీ చేసి దగ్గరలో రూమ్ కిరాయికి తీసుకొని ఉంటున్నారని తెలిపారు. మృతురాలు ద్వారా తెలుసుకొని, రెండు మూడు సార్లు మృతురాలు ఇంటి దగ్గరికి కల్లు తీసుకొని వెళ్లి అక్కడే ఇద్దరు తాగేవారు. ఆ క్రమంలో మృతురాలు ఒంటిపై బంగారు చెవి కమ్మలు, వెండి కాళ్ల కడియాలు, డబ్బులు ఉండడం నిందితురాలు గమనించింది. ఆ తరువాత దురుద్దేశంతో మృతురాలు ఒక్కతే ఇంటిలో ఉంటున్నదని తెలుసుకొని, ఆమెను చంపి ఆమె వద్ద ఉన్న బంగారం డబ్బులు దొంగలించాలనే దురుద్దేశంతో, తేదీ 08-05-2025న మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు నిందితురాలు, మృతురాలు వద్దకు వెళ్లి ఆమెను మాయమాటల్లో పెట్టి ఆమె మెడలో ఉన్న పసుపు దారంతో గట్టిగా ఆమె వెనకనుండి గుంజి చంపేసింది. ఆమె బంగారు చెవిపోగులు వెండి కాళ్ల వెండి కడియాలు దొంగిలించిందని పై నేరం ఒప్పుకుంది.

పై నిందితురాలి వద్ద నుండి బంగారు చెవిపోగులు, వెండి కాళ్ల కడియాలు స్వాధీనం చేసుకుని నిందితురాలను అరెస్టు చేసి జ్యూడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందని గజ్వేల్ ఏసిపి తెలిపారు. హత్య జరిగిన 24 గంటల్లో కేసులు చేదించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, తొగుట సిఐ లతీఫ్, ఏఎస్ఐలు ఒమెర్, యాదగిరి, సిబ్బంది వెంకన్న, వెంకటేష్, రవి, నరేందర్, స్వామి, దివ్యలను, ఏసిపి గజ్వేల్ గారు అభినందించి, కమిషనర్ అఫ్ పోలీస్ సిద్దిపేట్ మేడం గారి చేతుల మీదుగా రివార్డు అందజేస్తామని తెలిపారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవ కార్యక్రమాలు






తొలిఅడుగు, ధర్మారం, మే 10 : కొలుముల దామోదర్ యాదవ్ స్వర్ణలత కెనడా దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఉదయం ఖిలవనపర్తి లక్ష్మీనరసింహస్వామి మూడవరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాస్ పురోహితులు గారిచే, కొలుముల దామోదర్ యాదవ్ స్వరమలత గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి అర్చనలు మరియు హెూమోఅర్చనలు చేయడం జరిగింది, ఆలయ చైర్మన్ సంతోష్ ఆధ్వర్యంలో ఆలయానికి కొలుముల స్వర్ణత దామోదర్ యాదవ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పురోహితులు శ్రీనివాస్ గారి కోరిక మేరకు ఒక కూలర్ ను అందజేయడం జరిగింది,

అనంతరం వివాహ వార్షికోత్సవ సందర్భంగా ధర్మారం జూలపల్లి మండలాల్లో పెద్ద మొత్తంలో సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు తెలిపారు, వివరాలు ఇలా ఉన్నాయి ధర్మారం మండల ప్రధాన చౌరస్తా ఆవరణలో సల్ల మజ్జిగ పంపిణీ చిరు వ్యాపారులకు5 గొడుగులు అందజేత విద్యార్థికి సైకిల్ అందజేసిన ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, ఖిలవనపర్తి గ్రామానికి చెందిన భూతగడ్డ వసంత ఈటీవల మృతిచెందగా వారి ఇద్దరు చిన్నపిల్లలు కు 5000 రూపాయల ఆర్థిక సహాయం లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ సంతోష్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది, అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ సంతోష్ మరియు ఆలయ కమిటీ డైరెక్టర్లు తో కలిసి వారి ఆధ్వర్యంలో కొలుముల స్వర్ణలత దామోదర్ యాదవ్ గార్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ స్వీట్ పంపిణీ చేయడం జరిగింది, దొంగతుర్తి గ్రామంలోని చింతల పావని రాజేశం కూతురు వివాహానికి 10000, పదివేల రూపాయల ఆర్థిక సహాయం గ్రామ ఫౌండేషన్ సభ్యుడు తమ్మడవేన అంజయ్య ఆధ్వర్యంలో అందించడం జరిగింది, నర్సింల పల్లె గ్రామంలో అమర గాని కొమురయ్య కాలుకు శాస్త్ర చికిత్స అయి ఇంటికి పరిమితమైన ఇంటికి పరిమితమైన నందున వైద్య ఖర్చులకోసం ఐదువేల రూపాయలను ఫౌండేషన్ సభ్యుడు ఆవుల ఎల్లయ్య ఆధ్వర్యంలో అందించడం జరిగింది, జూలపల్లి మండలంలోని కుమార్ రాజేశం ఆధ్వర్యంలో పది సేవా కార్యక్రమలు చేయడం జరిగింది,

సిరిసిల్లలోని వివిధ సేవా కార్యక్రమాలు పౌండేషన్ సభ్యులు చేయడం జరిగింది, కొలువుల స్వర్ణలత దామోదర్ యాదవ్ వారసత్వం సందర్భంగా మీద చేసిన సేవా కార్యక్రమాలు ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ మాట్లాడుతూ ఎప్పుడు దంపతులు ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ దామోదర్ యాదవ్ ధర్మారం మండలానికె ఆదర్శం కొలుముల దామోదర్ చేసిన సేవలు ఎన్ని చెప్పిన తక్కువే అని తెలియజేశారు సేవా కార్యక్రమాల్లో ధర్మారం మండలానికి ఆదర్శం అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు,జెల్ల సంపత్,ఆవుల మహేష్,ఆవుల ఎలయ్య,తమ్మడవేణి అంజి ఖిలవనపర్తి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ సంతోష్ మరియు డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం మహిపాల్ రమేష్ మంతెన సంతోష్ రావు, కాల్వల బాపు ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా?



తొలిఅడుగు : ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం. రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.


## ఈ టీ అందరికీ మంచిది కాదట..!



తొలిఅడుగు : ప్రస్తుత రోజుల్లో మనలో చాలా మంది సాధారణ టీకి బదులు లెమన్ టీని ఎంచుకుంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ జ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, శరీరం డిటాక్స్ అవడంలో సహాయపడతాయనే నమ్మకం వల్ల దీని వినియోగం పెరుగుతుంది. అయితే కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీన్ని తాగడం వల్ల మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. అలాంటి సందర్భాల్లో దీన్ని ఉపయోగించకపోవడం మంచిది. పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు.కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు.

# కాలం చేసిన వారి ఫొటోలు ఇంట్లో పెడుతున్నారా..

తొలిఅడుగు : చనిపోయిన వారి ఫొటోలు ఇంట్లో ఉంచడం గౌరవప్రదమైన ఆచారం. అయితే, వాస్తు శాస్త్ర నియమాలను పాటించడం వల్ల ఈ ఆచారం ఇంట్లో సానుకూల శక్తిని నిలబెడుతుంది. ఫొటోలను సరైన దిశలో, తగిన సంఖ్యలో, గౌరవంగా ఉంచడం ద్వారా కుటుంబం శాంతి, శ్రేయస్సు పొందవచ్చు. ప్రతికూల శక్తిని నివారించడానికి, పడకగది, పూజా గది వంటి స్థలాల్లో ఫొటోలను ఉంచకూడదు. ఇంట్లో చనిపోయిన వారి ఫొటోలు ఉంచడం భారతీయ సంప్రదాయంలో సామాన్యమైన ఆచారం. చాలా మంది తమ వారిపై ఉన్న ప్రేమతో గుమ్మానికి ఎదురుగా కనిపించేలా ఫొటో ఫ్రేములను ఉంచుతుంటారు. ఇంకొందరు దేవుడి గదిలో పెడుతుంటారు. అయితే, ఇలా చేయడం ఎంత వరకు మంచిది? ఈ ఆచారం వెనుక ఆధ్యాత్మిక నమ్మకాలతో పాటు వాస్తు శాస్త్రం కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చనిపోయిన వారి ఫొటోలు ఇంట్లో ఉంచడం వల్ల పూర్వీకుల జ్ఞాపకాలు నిలిచి ఉంటాయి. కుటుంబ సభ్యులు వారి సానుకూల గుణాలను గుర్తుచేసుకుంటారు. ఈ ఆచారం పూర్వీకుల పట్ల గౌరవాన్ని చూపిస్తుంది. వాస్తు శాస్త్రం ప్రకారం, ఫొటోలను దక్షిణ గోడపై ఉత్తరం వైపు చూసేలా ఉంచడం వల్ల వారి ఆత్మకు శాంతి చేకూరుతుంది. ఇది ఇంట్లో వారసత్వ భావాన్ని కాపాడుతుంది. కుటుంబ సభ్యులకు మనసు నెమ్మదిని ఇస్తుంది. కొన్ని నమ్మకాల ప్రకారం, పూర్వీకుల ఆశీస్సులు కుటుంబానికి శ్రేయస్సును తెస్తాయి. వాస్తు శాస్త్రం ప్రకారం, చనిపోయిన వారి ఫొటోలను సరైన స్థలంలో ఉంచకపోతే ఇంట్లో శక్తి సమతుల్యత దెబ్బతినవచ్చు. పడకగది, పూజా గది, లేదా ప్రధాన గదుల్లో ఫొటోలు పెట్టడం మంచిది కాదు. ఇది కుటుంబ సభ్యుల మనసులో బాధ, భయం కలిగించవచ్చు. ఫొటోలు ఎక్కువగా ఉంచడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరిగే అవకాశం ఉందని వాస్తు నిపుణులు హెచ్చరిస్తారు. పూజా గదిలో దేవుళ్లతో పాటు ఈ ఫొటోలను ఉంచి పూజించడం కూడా సరికాదు. ఇది దేవతల ఆగ్రహానికి కారణం కావచ్చని నమ్ముతారు. చనిపోయిన వారి ఫొటోలను ఉంచేటప్పుడు వాస్తు శాస్త్రం కొన్ని నియమాలను సూచిస్తుంది. ఫొటోలను దక్షిణ గోడపై ఉత్తరం వైపు చూసేలా వేలాడదీయడం ఉత్తమం. ఇలా చేయడం వల్ల ఆత్మకు శాంతి లభిస్తుందని నమ్మకం. ఒకటి లేదా రెండు ఫొటోలను మాత్రమే ఎంచుకుని, జాగ్రత్తగా ఉంచడం మంచిది. ఫొటోలను శుభ్రంగా ఉంచి, గౌరవంగా చూసుకోవాలి.



పగిలిన ఫ్రేములు లేదా దెబ్బతిన్న ఫొటోలను వెంటనే తొలగించాలి. ఇంటి ప్రధాన గదుల్లో ఫొటోలను ఎక్కువగా ప్రదర్శించకూడదు. ఆధ్యాత్మిక దృక్కోణంలో, చనిపోయిన వారి ఫొటోలు ఇంట్లో ఉంచడం వల్ల కుటుంబం వారి ఆత్మలతో సంబంధాన్ని కొనసాగిస్తుంది. కొన్ని సంప్రదాయాల్లో, ఈ ఫొటోల వద్ద దీపం వెలిగించడం వల్ల ఆత్మకు శాంతి చేకూరుతుందని చెబుతారు. ఈ ఆచారం కుటుంబ సభ్యులకు మానసిక బలాన్ని ఇస్తుంది. అయితే, ఈ ఫొటోలను దేవుళ్లతో సమానంగా పూజించడం సరికాదని ఆధ్యాత్మిక గురువులు సూచిస్తారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# విల్లు వంటి ఒంపులతో సొగసు బాణాలు సంధిస్తున్న ఈషా రెబ్బ..



తొలిఅడుగు : తన అందం, అభినయంతో కుర్రకారు మనసు దోచేయడం ఈమె ప్రత్యేకత. తెలుగు సినిమాల్లో హీరోయిన్ గా, సహాయనటిగా ఎన్నో సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగమ్మాయిగా తనకంటూ ఇండస్ట్రీలో ఓ మంచి గుర్తింపును సంపాదించుకుంది ఈ వయ్యారి. ఆమె ఎవరో కాదు.. ఓరుగల్లు పిల్ల ఈషా రెబ్బ. ఈమె కెరీర్, ఎడ్యుకేషన్, పుట్టినరోజు వంటి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

19 ఏప్రిల్ 1990 తెలంగాణలోని చారిత్రాత్మక నగరం వరంగల్ లో ఓ తెలుగు హిందూ కుటుంబంలో జన్మించింది అందాల భామ ఈషా రెబ్బ. ఈమె పెరిగింది మాత్రం హైదరాబాద్ నగరంలోనే. ఈ వయ్యారి వరంగల్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించింది. మాస్టర్స్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో డిగ్రీ పట్టా పొందింది. 2012లో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెరంగేట్రం చేసింది. అయితే హీరోయిన్ గా కెరీర్ మొదలైంది మాత్రం ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వంలో వచ్చిన అంతక ముందు సినిమాతో.. ఇందులో సుమంత్ అశ్విన్ హీరో.

తర్వాత రొమాంటిక్-కామెడీ చిత్రం అమీ తుమీలో కథానాయకిగా మెప్పించింది. ఇందులో ఆమె నటనకు విస్తృత స్పందన లభించింది. మూడు అవార్డులు కూడా లభించాయి. మాయా మాల్, దర్శకుడు, ఆ, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. తర్వాత ఎన్టీఆర్ హీరోగా వచ్చిన అరవింద సామెత వీర రాఘవ నుంచి సెకండ్ హీరోయిన్ గా మారింది ఈ వయ్యారి. తర్వాత కొన్ని చిత్రం కూడా సెకండ్ హీరోయిన్?గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. 2023లో మామా మశ్చీంద్రలో మరోసారి కథానాయకిగా కనిపించింది. 3 రోజెస్, పిట్టా కథలు, మాయ బజార్ ఫర్ సేల్, దయ వంటి వెబ్ సిరీస్ ల్లో కూడా నటించింది. ప్రస్తుతం 3 రోజెస్ సీజన్ 2లో నటిస్తుంది.

## కొత్త కబుర్లు పంచుకున్న న్యాచురల్ స్టార్



తొలిఅడుగు : హిట్ 3 ది థర్డ్ కేస్ మొదటి వారంలోనే వంద కోట్ల గ్రాస్ దాటేసి విజయవంతంగా రెండో వారంలోకి అడుగు పెట్టేసింది. ఇండో పాక్ సరిహద్దుల్లో ఏర్పడిన యుద్ధ వాతావరణం వల్ల సినీ సెలబ్రిటీలు వీలైనంత ఈవెంట్లు లేకుండా చూసుకుంటున్నారు కానీ న్యాచురల్ స్టార్ నాని ఈ రోజు హిట్ 3 సక్సెస్ మీట్ పెట్టి ఇలా చేయడం వెనుక ఉద్దేశంతో పాటు కొత్త కబుర్లు పంచుకున్నాడు. పాకిస్థాన్ కు చాలా పద్ధతిగా ఇండియన్ ఆర్మీ బుద్ధి చెబుతోందని, శత్రుదేశం వల్ల ఒక భారతీయ సినిమా సెలబ్రేషన్ చేయలేదనే కారణం వాళ్లకు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే టీమ్ అందరితో డిస్కస్ చేసి ఇది ఏర్పాటు చేసినట్టు వివరించాడు. ఇక విశేషాల వైపు చూస్తే హిట్ 4లో ఏసిపి వీరప్పన్ గా చేయబోతున్న కార్తీతో ఏదో పెద్దదే ప్లాన్ చేస్తున్నాడు నాని. ఇంకా సినిమా చూడాల్సిన వాళ్ళు చాలా ఉన్నారు కాబట్టి ఎక్కువ డీటెయిల్స్ రివీల్ చేయలేదు. మిక్కీ జె మేయర్ ని తీసుకోవడం గురించి కామెంట్స్ వచ్చాయని, ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్స్ కి అతను ఎలా న్యాయం చేస్తాడని అన్నారని, కానీ ఇలాంటి వాటికి గతంలో పని చేసిన వాళ్ళను కాకుండా ఒక ఫ్రెష్ సౌండ్ కోసం మిక్కీని తీసుకొచ్చామని, అదిప్పుడు మంచి ఫలితాన్ని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశాడు. శైలేష్ కొలనుతో కామెడీ సినిమా ఉండొచ్చని, కాకపోతే ఎప్పుడనేది చెప్పలేనని అన్నాడు. ఈ వీకెండ్ కి హిట్ 3కి కీలకం కానుంది. కొత్త రిలీజులు సింగిల్, శుభంకు డీసెంట్ టాక్ వచ్చినప్పటికీ అవి మాస్ ని టార్గెట్ చేసినవి కాకపోవడంతో నానికి మరో ఛాన్స్ దక్కింది. ఎలాగూ ఆడియన్స్ కి ఎక్కువ ఆప్షన్స్ లేవు. బుకింగ్స్ మళ్ళీ ఊపందుకున్న వైనం బుక్ మై షోలో కనిపిస్తోంది. దీన్ని ఇంకాస్త బలంగా పుష్ చేసే ఉద్దేశంతో నాని విజయోత్సవం చేసుకున్నాడు.

## మీనమేషాలు లెక్కబెడుతున్న స్టారర్



తొలిఅడుగు : చెప్పుకోదగ్గ క్యాస్టింగ్ ఉంది. విడుదల తేదీ ప్రకటిస్తే బిజినెస్ జరిగిపోతుంది. కానీ భైరవం టీమ్ మీనమేషాలు లెక్కబెడుతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కలయికలో రూపొందిన ఈ విలేజ్ డ్రామాని మరీ ఆర్ఆర్ఆర్ రేంజ్ లో మల్టీస్టారర్ అనలేం కానీ మినీ స్టారరని చెప్పొచ్చు. ఆల్రెడీ ఒక పాట చార్ట్ బస్టర్ అయ్యింది. పోస్టర్లు, టీజర్ జనంలో ఆసక్తిని పెంచాయి. తమిళ సూపర్ హిట్ గరుడన్ రీమేక్ గా రూపొందిన భైరవంకు నాంది ఫేమ్ విజయ్ కనకమేడల దర్శకత్వం వహించారు. శంకర్ కూతురు అదితి శంకర్ టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమవుతోంది. అన్నీ బాగానే ఉన్నా ఎలాంటి చప్పుడు చేయకుండా భైరవం ఇంత మౌనంగా ఎందుకు ఉందనే సందేహం రావడం సహజం. మంచు విష్ణుతో ఉన్న విభేదాల దృష్ట్యా కన్నప్పకు పోటీగా ఈ సినిమాని రిలీజ్ చేయాలని మనోజ్ పట్టుబడుతున్నట్టుగా ఒక వెర్షన్ ఉంది. అదే నిజమైతే జూన్ 27 అని ప్రకటించేయాలి. కానీ అలా జరగలేదు. వాస్తవమేంటో టీమ్ కే తెలుసు. ఇంకో వైపు ఓటిటి డీల్ ఎంతకీ తెగకపోవడం వల్లే నిర్మాత డేట్ వేయలేకపోతున్నారని ఇన్ సైడ్ టాక్. ఆశించిన దానికన్నా తక్కువ మొత్తం ఆఫర్ చేయడం వల్ల వేచి చూసే ధోరణిలో ఉన్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే డిలే వల్ల బజ్ తగ్గడం మొదలయ్యింది. చూస్తుంటే మేలో రావడం దాదాపు అసాధ్యమే. వచ్చే వారం స్లాట్ ఖాళీగా ఉన్నా భైరవం యూనిట్ నుంచి ఎలాంటి సౌండ్ లేదు. నెలాఖరులో 30న విజయ్ దేవరకొండ కింగ్ డమ్ ఉంది. ప్రస్తుతానికి వీళ్ళు అదే తేదీకి కట్టుబడ్డారు. ఒకవేళ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తే వాయిదా పడొచ్చు. అది కూడా ఇంకా తేలలేదు. జూన్ 20 కుబేర, సితారే జమీన్ పర్ ఉన్నాయి. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. అటుపై జూలైలో ఇంకా కష్టం. ఇంత స్పష్టంగా సమీకరణాలు కనిపిస్తుంటే భైరవం ఇంకా విడుదల తేదీ దోబూచులాడటం గమనార్హం. ఎక్కువ ఆలస్యం చేసినా ఉన్న బజ్ తగ్గిపోయే ప్రమాదముంది.

## ‘థగ్‌లైఫ్’ ఆడియో వేడుక వాయిదా




తొలిఅడుగు : కథానాయకుడు కమల్‌హాసన్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం ‘థగ్‌లైఫ్’. ఈనెల 16న ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో జరగాల్సివుంది. భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కమల్‌హాసన్ ప్రకటించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ‘ఆర్ట్ కెన్ వెయిట్%ా% ఇండియా కమ్స్ ఫస్ట్’ అనే శీర్షికతో ఒక ప్రకటన విడుదల చేశారు. ‘మన దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మే 16న జరగాల్సిన ‘థగ్‌లైఫ్’ ఆడియో విడుదలను వాయిదా వేస్తున్నాం. తిరిగి షెడ్యూల్ వివరాలను తెలుపుతాం. మన సైనికలు మన మాతృభూమి పరిరక్షణలో అంచంచలమైన ధైర్యంతో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తున్నారు. ఇది నిశ్శబ్ధ సంఘీభావం కోసం నిర్ణయం తీసుకుంటున్నాం. వేడుకలకు ఇది సరైన సమయం కాదని నేను నమ్ముతున్నా. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం’ అని ఆయన పేర్కొన్నారు. ‘నాయగన్’ (1987) వంటి హిట్ మూవీ తర్వాత 38 సంవత్సరాలకు మళ్లీ కమల్‌హాసన్-మణిరత్నం కాంబినేషన్‌లో ‘థగ్‌లైఫ్’ సినిమా రానుంది. శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యాలక్ష్మి, జోజు జార్జ్, అభిరామి, నాజర్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఉదయనిధి స్టాలిన్, ఆర్.మహేంద్రన్‌బీ శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మించిన నిర్మించిన ఈ సినిమా జూన్ 5న విడుదల కానుంది. ఎఆర్ రెహమాన్ సంగీత దర్శకుడిగా, రవి కె చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# ఐపిఎల్ వాయిదా : బిసిసిఐ



తొలిఅడుగు :ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-18 వారం రోజులు వాయిదా పడింది. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టోర్నీ నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐపిఎల్ మిగిలిన మ్యాచ్‌లను వారం రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. 'ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఫ్రాంచైజీలు ఆటగాళ్ల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశాయి. దీనిపై ఐపిఎల్ పాలక మండలిలో చర్చించాం. ప్రసారకర్తలు, స్పాన్సరర్లు, అభిమానుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. మన సాయుధ బలగాల స్థైర్యం, సన్నద్ధతపై మాకు పూర్తి విశ్వాసం ఉన్నప్పటికీ.. అందరి అభిప్రాయాలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఐపిఎల్ తమ 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చింది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతో టోర్నీని కొంతకాలం వాయిదా వేసినట్లు బిసిసిఐ అధికారులు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం లక్నో వేదికగా లక్నో-బెంగళూరు జట్ల మధ్య ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సి ఉంది. ధర్మశాల వేదికగా ఢిల్లీ-పంజాబ్ జట్ల మధ్య గురువారం జరగాల్సిన మ్యాచ్ కూడా అర్ధాంతరంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇక ఈ సీజన్‌లో ఇంకా 12 లీగ్ మ్యాచులు, రెండు క్వాలిఫయర్లు, ఒక ఎలిమినేటర్, మే 25న కోల్‌కతా వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 57 లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇంకా 16 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఐపిఎల్ టోర్నమెంట్‌ను వారంరోజులు వాయిదా వేయడాన్ని అన్ని ఫ్రాంచైజీలు మద్దతు తెలిపాయి. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ సహా పలు ఫ్రాంచైజీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈ వారం రోజుల్లో జరిగే మ్యాచ్‌ల టికెట్ డబ్బులను వాపస్ ఇస్తామని ఆయా ఫ్రాంచైజీలు 'ఎక్స్' వేదికగా వెల్లడించాయి. మే 10న (శనివారం) ఉప్పల్ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడాల్సి ఉంది. దీంతో ఆ మ్యాచ్ టికెట్లు కొన్నవాళ్లకు డబ్బులు రీఫండ్ చేస్తాం' అని ఆరెంజ్ ఆర్మీ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. అలాగే లక్నో-బెంగళూరు మధ్య లక్నోలోని ఏక్నా స్టేడియంలో శుక్రవారం జరగాల్సిన మ్యాచ్‌కు సంబంధించి తిరిగి ఇచ్చేస్తామని ఆ ఫ్రాంచైజీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.

# త్రివిధ దళాలకు క్రీడాకారుల సంఘీభావం!



తొలిఅడుగు :అపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో భారత క్రీడాలోకం త్రివిధ దళాలకు మద్దతుగా నిలిచింది. దేశ ప్రజల సంరక్షణ కోసం శ్రమిస్తున్న భద్రత దళాలకు పలువురు క్రీడాకారులు మద్దతుగా నిలిచారు. సైన్యం సేవలను కొనియాడుతూ పలువురు స్టార్ క్రీడాకారులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. తామంతా సైన్యం వెంటే ఉన్నట్టు తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను సయితం లెక్క పెట్టకుండా సరిహద్దుల్లో పోరాడుతున్న మన సైనికులకు సెల్యూట్ అంటూ కోహ్లి పోస్ట్ చేశాడు. క్లిష్ట సమయంలో అనుక్షణం దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న మన సైనికులకు అందరు మద్దతుగా నిలవాలని, వారిలో కొత్త ధైర్యాన్ని నింపాలని కోరాడు. దేశ సంరక్షణలో భాగంగా మన సైన్యం తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని టీమిండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ పేర్కొన్నాడు. మన దేశ గౌరవాన్ని పెంచడంలో సైనికులు ఎప్పుడూ ముందుంటారని వారి సేవలను కొనియాడాడు. మీ ధైర్యం, క్రమశిక్షణ, త్యాగమే జాతికి బలమని భారత బ్యాడ్మింటన్ స్టార్ పి.వి.సింధు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ వంటి పరిస్థితుల వేళ మన త్రివర్ణ పతకాన్ని ఎగురవేసిన మీ ధైర్యాన్ని, నిస్వార్ధ సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకుంటామని సింధు తెలిపింది. వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్, సౌరభ్ గంగూలీ, కైఫ్, అశ్విన్, యువరాజ్, ఇర్ఫాన్ పఠాన్ తదితర క్రికెటర్లు సయితం సైనికులకు సెల్యూట్ చేస్తూ పోస్టులు పెట్టారు.

# సెమీస్‌కు ఆయుశ్, ఉన్నతి



తొలిఅడుగు : తైపీ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ సెమీఫైనల్లోకి ఆయుశ్ శెట్టి, ఉన్నతి హుడా దూసుకెళ్లారు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఆయుశ్ శెట్టి 16-21, 21-19, 21-14తో బి.యంగ్(కెనడా)పై చెమటోడ్చి నెగ్గాడు. ముఖ్యంగా రెండో గేమ్‌లో ఇరువురు షట్లర్లు ప్రతి పాయింట్ కోసం పోరాడారు. ఆ సెట్‌లో ఆయుశ్ చేజిక్కించుకొని.. మూడో గేమ్‌లో యంగ్‌కు ఆయుశ్ ముచ్చెమటలు పట్టించి ఆ గేమ్‌ను సునాయాసంగా చేజిక్కించుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో ఉన్నతి ఉన్నతి హుడా కూడా సంచలనం నమోదు చేసింది. తనకంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్న తైపీకి చెందిన వై.యంగ్‌పై మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో చిత్తు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఆ గేమ్‌లో ఉన్నతి 21-8తో తొలి గేమ్‌ను చేజిక్కించుకొని.. రెండో గేమ్‌లో పోరాటాపోటీగా తలపడి 19-21తో ఆ సెట్‌ను కోల్పోయింది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 21-19తో చేజిక్కించుకొని సెమీస్‌కు చేరింది. సెమీస్‌లో ఉన్నతి జపాన్‌కు చెందిన మియాజాకితో తలపడనుంది.

# రికర్వులో సెమీస్‌కు దీపిక, పార్థ్



తొలిఅడుగు : ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-2 వ్యక్తిగత విభాగాల్లో దీపిక కుమారి, పార్థ్ సలుంకే సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. శుక్రవారం జరిగిన మూడో రౌండ్ పోటీలో పార్థ్ మూడు సార్లు ఒలింపిక్ ఛాంపియన్ కొరియాకు చెందిన కిమ్- జె-డియాక్‌ను చిత్తుచేశాడు. తొలిరౌండ్‌లో ఏకంగా మాజీ ఒలింపిక్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మాటే గజోజ్(టర్కీ)ను షూట్-ఆఫ్‌లో ఓడించిన పార్థ్%ా% ఆదివారం జరిగే వ్యక్తిగత సెమీస్‌లో పార్థ్ కొరియాకే చెందిన పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ కిమ్ పూజిన్‌తో తలపడతాడు. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో దీపిక కుమారి పారిస్ ఒలింపిక్స్ టీమ్ రజత పతక విజేత, చైనాకు చెందిన లీ-జియామన్‌పై 6-2తో విజయం సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్లో దీపిక కుమారి ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్, కొరియాకు చెందిన లిమ్-సిహియోన్‌తో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇక మిక్స్‌డ్ విభాగం సెమీఫైనల్లో అభిషేక్ వర్మ-మధుర ధమన్‌గోంకర్ 156-158పాయింట్ల తేడాతో బ్రిటన్ జంట చేతిలో ఓటమిపాలయ్యారు. శనివారం జరిగే కాంస్య పతక పోరులో వీరు మలేషియాకు చెందిన ఫాతిన్-మహ్మద్ జువైదితో తలపడ నున్నారు. ఇక కాంపౌండ్ టీమ్ ఫైనల్లో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్లో మెక్సికో తలపడనున్నాయి.

# టెస్ట్ క్రికెట్ కోహ్లీ గుడ్‌బై?



తొలిఅడుగు : టీం ఇండియా రన్ మెషీన్, కింగ్ విరాట్ కోహ్లీ ఫ్యాన్స్‌కి షాకింగ్ న్యూస్. టీం ఇండియా త్వరలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. అక్కడ అతిధ్య జట్టుతో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. అయితే ఇప్పటికే భారత జట్టుకు ఓ షాక్ తగిలింది. ఈ సిరీస్‌కి ముందే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ప్రకటించాడు. తాజాగా కింగ్ విరాట్ కోహ్లీ కూడా టెస్ట్‌ల నుంచి రిటైర్ అవ్వాలనే యోచనలో ఉన్నట్లు క్రికెట్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని అతను బిసిసిఐతో చెప్పినట్లు సమాచారం. ఇంగ్లండ్ పర్యటన భారత జట్టుకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఇప్పటికే రోహిత్ శర్మ రిటైర్ అవ్వడం జట్టుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇప్పుడు విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయితే జట్టు మిడిలార్డర్ చాలా బలహీనం అవుతుంది. దీంతో విరాట్ రిటైర్‌మెంట్ నిర్ణయం గురించి పునరాలోచించుకోవాలని బిసిసిఐ అతన్ని కోరినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరి కోహ్లీ తన నిర్ణయాన్ని మార్చుకుంటాడో.. లేదో వేచి చూడాల్సిందే.

# భయాందోళనలో విదేశీ క్రికెటర్లు?



తొలిఅడుగు :భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఐపిఎల్‌లో వివిధ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న విదేశీ క్రికెటర్లలో ఆందోళన నెలకొంది. దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బిసిసిఐ ఇప్పటికే ఐపిఎల్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసింది. ఇదిలావుంటే ఐపిఎల్‌లో ఆడేందుకు భారత్‌కు వచ్చిన విదేశీ క్రికెటర్లలో భయం వాతావరణం ఏర్పడింది. ఎప్పుడూ ఏ జరుతుందోనని భయపడుతున్నారు. ఈ సీజన్‌లో ఆస్ట్రేలియాకు చెందని ఎక్కువ మంది క్రికెటర్లు వివిధ జట్ల తరుపున ఆడుతున్నారు. ప్యాట్ కమిన్స్, హాజిల్‌వుడ్, ఆడమ్ జంపా, టిమ్ డేవిడ్, ట్రావిస్ హెడ్, స్టార్క్, స్టోయినిస్ తదితర ఆస్ట్రేలియా ఆటగాళ్లు వివిధ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతేగాక ఇంగ్లండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, శ్రీలంక దేశాలకు చెందిన క్రికెటర్లు కూడా ఐపిఎల్‌లో ఆడుతున్నారు. ప్రస్తుతం వీరందరిలో భయం నెలకొంది. సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి వెళ్లి పోవాలనే ఆలోచనలో వీరున్నట్టు తెలుస్తోంది. కాగా, బిసిసిఐ టోర్నమెంట్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసిన నేపథ్యంలో విదేశీ క్రికెటర్లు తమ తమ దేశాలకు వెళ్లిపోతారా లేకుంటే భారత్‌లోనే ఉంటారా అనే దానిపై స్పష్టత రావడం లేదు.